# కలుగోళ శాంభవి అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే

**కావలి పెన్ పవర్ – జూన్ 28**

కావలి గ్రామ దేవత శ్రీ కలుగోల శాంభవి అమ్మవారిని కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి శనివారం దర్శించుకున్నారు. శ్రీ భ్రమరాంబికా సేవా సమితి, కావలి సేవా బృందం వారి ఆహ్వానం మేరకు శ్రీ కలుగోళ శాంభవి అమ్మవారికి సారె సమర్పించే కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. స్థానిక లతా థియేటర్ వద్ద ఉన్న గంగమ్మ తల్లి ఆలయం వద్దనుంచి ఎమ్మెల్యే అమ్మవారి ప్రతిమ తీసుకుని మహిళలు తోటి కలుగోళ శాంభవి ఆలయం వరకు ఊరేగింపుగా వెళ్లి అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. ఎమ్మెల్యే కు ఆలయ అర్చకులు ఘన స్వాగతం పలికారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వాసవి వనిత లెజండ్స్ సభ్యులు, మహిళలు, టీడీపీ నాయకులు, భక్తులు భారీగా పాల్గొన్నారు.



పెన్ పవర్
నెల్లూరు । తిరుపతి । చిత్తూరు

# 9వ తేదీ జరిగే సమ్మెను జయప్రదం చేయండి





**కావలి రూరల్ – పెన్ పవర్ జూన్ 28**

కార్మిక సంఘాలు దేశవ్యాప్త సమ్మె పిలుపులో భాగంగా సిఐటియు అనుబంధ అంగన్ వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ఆధ్వర్యంలో శనివారం కావలి ప్రాజెక్టు సిడిపిఓ సౌజన్య కి సమ్మె నోటీసు ఇవ్వడం జరిగింది. అనంతరం సిఐటియు నాయకులు ఆ సంఘం గౌరవ అధ్యక్షులు పసుపులేటి పెంచలయ్య మాట్లాడుతూ ప్రభుత్వాలు మారుతున్నప్పటికీ అంగన్వాడి ల సమస్యలు పరిష్కారం కావడం లేదని అన్నారు. తక్కువ వేతనాలు ఇచ్చి యాప్ ల ద్వారా పని భారాన్ని పెంచుతున్నారని పని భారాన్ని తగ్గించాలని కనీస వేతనం 26 వేలు ఇవ్వాలని ప్రభుత్వ సంక్షేమ పథకాలు ఇవ్వాలని అంగన్వాడిలు ఎదురుకొంటున్న సమస్యలన్నిటిని పరిష్కరించాలని కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా 9.7.2025 న జరుగు దేశవ్యాప్త సమ్మెలో అంగన్వాడి వర్కర్లు అండ్ హెల్పర్లు పాల్గొని సమ్మెను జయప్రదం చేయాలని కార్మికుల ఐక్య పోరాటలా ద్వారానే సమస్యలు పరిష్కరించుకోవాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు సుభాషిని, కళావతి, జయంతి, జ్యోతి, ప్రభావతి, వజ్రమ్మ తోపాటు అంగనవాడి వర్కర్లు పాల్గొన్నారు.

# త్వరలో దగదర్తి విమానాశ్రయ పనులు ప్రారంభం





**కావలి పెన్ పవర్ – జూన్ 28**

దామవరంలోని విమానాశ్రయానికి సంబందించిన భూ సమస్యలు పరిష్కారమై త్వరలోనే విమానాశ్రయ పనులు ప్రారంభం అవుతాయని కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డితెలిపారు. శనివారం సాయంత్రం కావలి ఆర్డిఓ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ ఆనంద్, కావలి ఆర్డిఓ వంశీకృష్ణతో కలిసి రైతులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. భూ సమస్యలు ఉన్న రైతులతో వారు మాట్లాడారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి మాట్లాడుతూ సుమారు 700 ఎకరాలను భూసేకరణ చేయాల్సిన అవసరం ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం 100 రోజులు పూర్తి చేసుకున్నప్పుడే 96 కోట్ల రూపాయల నిధులనను దామవారం ఎయిర్పోర్ట్ భూసేకరణకు వెచ్చించడం జరిగిందన్నారు. వీటికి సంబంధించి ఇప్పటికే రూ.30 కోట్లు ఆర్డీవో అకౌంట్ లో డిపాజిట్ చేసి ఉన్నారని తెలిపారు. ఇప్పుడు మిగతా నిధులు కూడా రెడీ చేస్తున్నారని తెలిపారు. త్వరలో దామవరం ఎయిర్పోర్ట్ కి శంకు స్థాపన చేయాలని మన రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చాలా ఎక్కువగా కృషి చేయడం కూడా జరిగిందన్నారు. రాబోయే కొద్ది నెలల్లోనే దామవరం ఎయిర్పోర్ట్ కూడా శంకు స్థాపన చేసేదానికి ఈ సమావేశం సుగమం చేసిందన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో కావలి గడ్డపై టిడిపి జెండా ఎగరవేద్దాం

**పదవులు ఉన్నా లేకున్నా ప్రతి కార్యకర్తకు సముచిత స్థానం కల్పిస్తా.**

**అధికారం లేకపోయినా వైసీపీతో యుద్ధం చేసిన వారినే కొనసాగిస్తున్నాను.**

**ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి**








**కావలి పెన్ పవర్ – జూన్ 28**

తెలుగుదేశం పార్టీకి చేసిన సేవలను మెచ్చి, మీ కష్టాన్ని చూసి మీకు పదవులు ఇచ్చానని, ప్రతి కార్యకర్త పదవులు ఉన్నా లేకున్నా మన పార్టీ కోసం శ్రమించి రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కావలి గడ్డపై టిడిపి జెండాను ఎగరవేద్దామని ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి అన్నారు. శనివారం కావలి టిడిపి కార్యాలయంలో నాయకులు, కార్యకర్తల సమావేశం, కమిటీల ఎంపిక ఎమ్మెల్యే ఆధ్వర్యంలో పార్టీ అబ్జర్వర్ల సమక్షంలో నిర్వహించారు. ఈ సమావేశంలో పట్టణ, మండల అధ్యక్షులను, కార్యదర్శులను నియమించారు. ప్రతి కార్యకర్త ప్రభుత్వం విడుదల చేస్తున్న ప్రతి పథకాన్ని ప్రజలకు అందజేసి పార్టీ బలోపేతానికి సమన్వయంతో పని చేస్తారని పదవులు ఇవ్వడం జరిగిందని ఎమ్మెల్యే తెలిపారు. పదవులు ఉన్నా లేకున్నా కూడా అందరికీ సముచిత స్థానాన్ని కల్పిస్తానని అన్నారు. మనందరం కలిసి మన పార్టీ బలోపేతానికి కృషి చేసి స్థానిక సంస్థ ఎన్నికల్లో విజయం సాధించేందుకు నేటి నుంచే కష్టపడి పని చేయాలన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 75 ఏళ్ల వయసులో కూడా మన రాష్ట్ర అభివృద్ధి కోసం, రాష్ట్ర ప్రజల కోసం ఎంతో శ్రమను దానం చేస్తున్నారన్నారు. అలాంటి గొప్ప వ్యక్తి కోసం మన జీవితంలో మనం కూడా కొంత సమయం, శ్రమను దానం చేయలేమా అని అన్నారు. ఎన్నికల్లో మీరు చేసిన శ్రమ వల్లే ఎవరికి రాని మెజారిటీ నాకు వచ్చిందన్నారు. ఇంతటి మెజార్టీతో నన్ను గెలిపించిన ప్రతి కార్యకర్తకు రుణపడి ఉన్నానన్నారు. ఎమ్మెల్యేగా గెలిచిన దగ్గర నుండి కావలిలోనే ఉంటూ ప్రతి నిత్యం ప్రజలకు అందుబాటులో పనిచేస్తూ నావంతు కృషి చేస్తున్నానన్నారు. నాపై ఎన్ని విమర్శలు చేసిన నా కావలి ప్రజల కోసం, కావలి అభివృద్ధి కోసం ఇంకా రెట్టింపు ఉత్సాహం తో పని చేస్తున్నానన్నారు. పార్టీ కోసం కష్టపడే ప్రతి కార్యకర్త గుర్తున్నారని, ప్రతి ఒక్కరినీ కూడా కాపు కాసుకుంటానని ఎమ్మెల్యే తెలిపారు... నూతన మండల కమిటీలను ఈ సందర్భంగా అబ్జర్వర్లు ప్రకటించారు. కావలి పట్టణ అధ్యక్షులు గుత్తికొండ కిషోర్ బాబు, కావలి పట్టణ ప్రధాన కార్యదర్శి జ్యోతి బాబురావు, కావలి రూరల్ మండల అధ్యక్షులు ఆవుల రామకృష్ణ, కావలి రూరల్ మండల ప్రధాన కార్యదర్శి ఉప్పాల వెంకట్రావు, అల్లూరు మండల అధ్యక్షులు బండి శ్రీనివాసులు రెడ్డి, అల్లూరు మండల ప్రధాన కార్యదర్శి అంబటి రాజేంద్ర, అల్లూరు పట్టణ అధ్యక్షులు రామిశెట్టి కృష్ణ చైతన్య, అల్లూరు పట్టణ ప్రధాన కార్యదర్శి అరగల రమణయ్య, బోగోలు మండల అధ్యక్షులు మాలేపాటి నాగేశ్వరరావు, బోగోలు మండల ప్రధాన కార్యదర్శి లేళ్లపల్లి సుధీర్ బాబు, దగదర్తి మండల అధ్యక్షులు అల్లం హనుమంతరావు, దగదర్తి మండల ప్రధాన కార్యదర్శి వింజం కొండపనాయుడు ఎన్నికయ్యారు. నూతనంగా ఎన్నికైన వారిని ఎమ్మెల్యే సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల పరిశీలకులు దొడ్డా వెంకట సుబ్బారెడ్డి, చక్కా మదన్ కుమార్, పొన్నెబోయిన చెంచు కిషోర్, భారీ ఎత్తున నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆర్ టి ఈ యాక్ట్ 12(1) సి ప్రైవేట్ పాఠశాలలో కచ్చితంగా అమలు చేయాలి.

**హై స్కూల్లో అడ్మిషన్స్ తక్కువగా ఉన్నాయి -జిల్లా విద్యాశాఖ అధికారి బాలాజీ రావు**





**కావలి పెన్ పవర్ – జూన్ 28**

కావలి పట్టణంలోని చైతన్య ఇంగ్లీష్ మీడియం స్కూల్ నందు కావలి, ఆత్మకూరు డివిజన్ పరిధిలోని మండల విద్యాశాఖ అధికారులకు , ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులకు శనివారం సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నెల్లూరు జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీ బాలాజీ రావు హాజరయ్యారు.అనంతరం ఈ సమావేశంలో మండల మరియు పాఠశాల పరిధిలోని ఉపాధ్యాయుల క్యాడర్ స్ట్రెంత్, స్టూడెంట్స్ రోల్ పర్టికులర్స్ , క్లస్టర్ ఉపాధ్యాయుల విధులు, ప్రతిరోజు 9 గంటలకు హాజరు నమోదు, డ్రాప్ అవుట్ విద్యార్థులను పాఠశాలలో చేర్పించుట, ఆర్ టి ఈ యాక్ట్ 12(1)%ు% ప్రైవేటు పాఠశాలలో అమలును ప్రస్తావిస్తూ ఈ యాక్ట్ ను ఎవరైనా ఉల్లంఘిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు, నవంబర్ 10 కళ్ళ పదో తరగతి సిలబస్ కంప్లీట్ చేయాలని ఆదేశించారు. ఆధార్ లేని పిల్లలను పాఠశాలలో అడ్మిషన్ రిజెక్ట్ చేయడం అడ్మిషన్లు రిజెక్ట్ చేసే హక్కు మనకు లేదు కరికులం ఆక్టివిటీస్ మాత్రం ఫస్ట్ ప్రియారిటి ఇవ్వండి ఎక్స్ట్రా కరికులం ఆక్టివిటీస్ ఎట్టి పరిస్థితుల్లో కూడా మార్నింగ్ నిర్వహించవద్దు తల్లిదండ్రులు మన మీద నమ్మకం ఉంచి మన పాఠశాలలకు విద్యార్థులను పంపిస్తున్నారు ఆ నమ్మకం వాళ్ళకి కుదరాలంటే మనం బాధ్యతగా పనిచేయాలి. మీరందరూ కూడా మీ సీట్లకు పరిమితం కాకుండా విద్యార్థులతో ఇంట్రాక్ట్ అవ్వాలని కఠినంగా ఆదేశించారు,అకాడమిక్ సంవత్సరంలోని విద్యా విషయాలు మొదలైన ముఖ్య విషయాలను సమావేశంలో తెలియజేయడం జరిగింది. ఈ సమావేశంలో మండల విద్యాశాఖ అధికారులు మరియు ప్రధాన ఉపాధ్యాయులు అందరూ పాల్గొనడం జరిగింది.

# రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో ఎన్సీసీ విద్యార్థులకు రక్త గ్రూపు నిర్ధారణ పరీక్షలు




**కావలి పెన్ పవర్ – జూన్ 28**

కావలి పురపాలక సంఘ ఉన్నత పాఠశాల పాత ఊరు నందు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, కావలి వారిచే 75 మంది ఎన్సిసి క్యాడేట్స్ కు ఉచిత రక్త గ్రూపు నిర్ధారణ పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమములో పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయురాలు శ్రీదేవి పాల్గొని ఎన్సిసి క్యాడెడ్స్ ను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రతి ఒక్కరు రక్త గ్రూపులపై అవగాహన కలిగి, భవిష్యత్తులో రక్తదానముపై అవగాహన కల్పించుకొని రక్తదాతలుగా మారాలని, దేశానికి సేవ చేసే దృక్పథం కలిగి ఉండాలని తెలియజేశారు. ఈ సందర్భముగా ఎన్సిసి అధికారి మస్తాన్ వలి మాట్లాడుతూ ఎన్సిసి క్యాడేట్స్ కు ఉచిత రక్త గ్రూపు నిర్ధారణ పరీక్షలు నిర్వహించిన రెడ్ క్రాస్ సొసైటీ, కావలి వారికి ధన్యవాదములు తెలియజేశారు. ఈ కార్యక్రమములో పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయురాలు శ్రీదేవి, ఎన్సిసి అధికారి మస్తాన్వలి ,టెక్నీషియన్స్ పద్మావతి, శేషమ్మ ,ఎన్సిసి సహాయకులు వెంకటేశ్వర్లు మరియు ఎన్సిసి క్యాడేట్స్ పాల్గొన్నారు.

# మత సామరస్యాలకు ప్రతీక బారా షాహీద్ దర్గా

**భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా కూటమి నాయకులు వసతులు కల్పించారు**

**బారా షాహీద్ దర్గాను పరిశీలించిన జనసేన నాయకులు -కిషోర్ గునుకల- జనసేన**





**నెల్లూరు, (పెన్ పవర్) జూన్ 28**

నెల్లూరు కే ప్రతిష్టాత్మకంగా జరగనున్న రొట్టెల పండగ సందర్భంగా బారాషాహీద్ దర్గా వద్ద ఏర్పాట్లను జనసేన నాయకులు నూనె మల్లికార్జున యాదవ్,జిల్లా ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్,రాష్ట్ర సంయుక్త కార్యదర్శి సుందర్ రామిరెడ్డి,కార్యాలయం ఇన్చార్జ్,బారా షాహిద్ ఆర్గనైజింగ్ సెక్రటరీ ఆజాద్ జమీర్,కమిటీ సభ్యులు యస్దాని, సుల్తాన్,షఫీ మరియు ఇతర జనసేన నాయకులు పర్యవేక్షించారు. తమ కోరికలు నెరవేరాలని దేశ విదేశాల నుంచి వచ్చే భక్తులు కోరికలను ఇక్కడి బాబాలు ఆశీర్వదించినట్టే రాష్ట్రం లో పేదల కనీస అవసరాలు కల్పించే దిశగా అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ మహా యజ్ఞం చేస్తున్నారు. వారు అధికారంలోకి రావాలని గత దీనికి ముందు ఐదు సంవత్సరాలుగా ఇక్కడ పూజలు జరిపాం.మా కోరికలు ఫలించి పవన్ కళ్యాణ్ డిప్యూటీ సీఎం గా పేదలకు సేవలందిస్తున్నారు. మా రూరల్ హట్రిక్ ఎమ్మెల్యే శ్రీధర్ రెడ్డి,మున్సిపల్ శాఖ మాత్యులు శ్రీ పొంగూరు నారాయణ ఆధ్వర్యం లో అంగరంగ వైభవంగా జరగనున్న రొట్టెలు పండగ మహోత్సవానికి భక్తులకు ఏ విధమైన అసౌకర్యం కలగకుండా కల్పించిన ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..,... గత ఆరు సంవత్సరాలుగా బారాషాయద్ దర్గా నందు అధ్యక్షులు పవన్ కళ్యాణ్ కోసం ప్రత్యేక పూజలు జరుపుతున్నారు. కమిటీ సభ్యులుగా అవకాశం జనసేన నాయకులకు అవకాశం కల్పించినందుకు కోటం రెడ్డి శ్రీధరన్న కు ప్రత్యేక అభినందనలు. ప్రతిష్టాత్మకంగా జరుగునున్న ఈ వేడుకలను దగ్గరుండి పరిశీలిస్తామని జనసేన కమిటీ తరపున ఎన్నికైన జనసేన సభ్యులు తెలిపారు.

# అధ్యక్ష కార్యదర్శులుగా మాలేపాటి, లేళ్లపల్లి

**మరో మారు మాలేపాటి కే పగ్గాలు**

**బిట్రగుంట పెన్ పవర్ జూన్ 28**

బోగోలు మండలంలో తెలుగుదేశం పార్టీ అధ్యక్షులుగా మాలేపాటి నాగేశ్వరరావు తిరిగి ఎంపిక కావడం బోగోలు మండలంలోని తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలకు సంతోషకరమైన విషయం శనివారం కావలి శాసనసభ్యులు దగ్గు మాటి వెంకటకృష్ణారెడ్డి నియోజకవర్గంలోని అన్ని ప్రాంతాలకు మండల అధ్యక్షులను కార్యదర్శులను అలాగే పట్టణ ముఖ్య నాయకులను ప్రకటించగా బోగోల మండలంలో తెలుగుదేశం పార్టీ అధ్యక్షులుగా మా నాగేశ్వరరావు కార్యదర్శిగా లేళ్లపల్లి సుధీర్ తిరిగి ఎంపిక కావడం కావలి శాసనసభ్యులు వీరిపై ఉంచిన నమ్మకానికి నిదర్శనమని చెప్పవచ్చు నియోజకవర్గంలో కష్టపడి పనిచేసే వారికి ఎప్పుడు ప్రాధాన్యత ఉంటుందని శాసన సభ్యులు ప్రకటించడం హర్షణీయం ఆ క్రమంలో బోగోలు మండలంలో అధ్యక్షు పదవి కోసం పలువురి పేర్లు పరిశీలనలోకి వచ్చినట్లు వినికిడి కానీ మరల మండల అధ్యక్ష పదవి మాలేపాటి నాగేశ్వరరావును వరించడం శుభ పరిణామం అని చెప్పవచ్చు అయితే మండలంలోని పలు ప్రాంతాల నుండి కొంతమంది అధ్యక్ష పదవి కోసం పోటీ పడ్డట్లు తెలుస్తుంది నాటకీయ పరిణామాల మధ్య ఎందరి పేర్లు పరిశీలనలోకి వచ్చిన తిరిగి తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉండగా మరో మారు అవకాశం రావడం గొప్ప విషయమనే చెప్పవచ్చు పార్టీలో అంతర్గతంగా కొంతమందికి మండల అధ్యక్ష పీఠంపై ఆశలు ఉన్న వారిని పరిశీలనలోకి తీసుకోక పోవడం కలిసి వచ్చిన అంశమని చెప్పవచ్చు అలాగే కార్యదర్శిగా లేళ్లపల్లి సుధీర్ ఏకగ్రీవంగా ఎన్నికై ఉండవచ్చని పలువురి అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు సుధీర్ సౌమ్యుడిగా అందరితో కలిసిపోయే వ్యక్తి కావడం మరో మరో అవకాశం వచ్చిందని చెప్పొచ్చు.





## మంతెన వారి పాలెం గ్రామంలో నట్టల నివారణ మందు, దాణా పంపిణీ



**పెన్ పవర్ బ్యూరో బాపట్ల జూన్ 28**

పిట్టలవాణిపాలెం మండలంలోని మంతెన వారి పాలెం గ్రామంలో శనివారం పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో గొర్రెలు, మేకలకు నట్టల నివారణ మందు,దాణా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ టీడీపీ నాయకులు లక్కంరాజు వెంకటపతి రాజు ముఖ్య అతిథిగా హాజరు అయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం సంవత్సరం లో నాలుగు సార్లు జీవాలకు నట్టల నివారణ ముందుకు శ్రీకారం చుట్టింది అన్నారు.ఈ మందు వల్ల జీవాలలో పెరుగుదల బాగుంటుంది అని, పునరుత్పత్తి సమస్యలను తగ్గించ వచ్చు అన్నారు.పాడి రైతులకు దానా50 శాతం సబ్సిడీ తో కేవలం555రూపాయలకు మాత్రమే అందించటం ఒక శుభ పరిణామం అన్నారు. ఈ కార్యక్రమంలో పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ కాటూరి తిరుమల తేజ,సిబ్బంది పాల్గొన్నారు..

## మడక గ్రామంలో ఎంపీడీఓ ఆకస్మిక తనిఖీ

### పలు అభివృద్ధి పనులపై సూచనలు - ఎంపీడీఓ అరుణ కుమారి



**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, మచిలీపట్నం, జూన్, 28:**

పెడన మండల పరిధిలోని మడక గ్రామంలో మండల ప్రాథమిక పాఠశాలను ఎంపీడీవో అరుణ కుమారి డిప్యూటీ ఎంపీడీవో;;ఎం నాగిరెడ్డి తో;;కలిసి శనివారం ఆకస్మికంగా పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలలో నెలకొన్న సమస్యలు, భోజన వసతి పై విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో విద్యార్థులకు ఏర్పాటు చేస్తున్న వంటలను, కూరగాయలను పరిశీలించి,రికార్డులను తనిఖీ చేశారు. అనంతరం ఎంపీడీఓ మాట్లాడుతూ.. మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం అందించాలన్నారు. పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలన్నారు. విద్యార్థులు సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు.గ్రామంలోని నిర్వహిస్తున్న పారిశుధ్యం పనులను ఆమె పరిశీలించారు. ఇంటింటికి వ్యర్థాల సేకరణ, సంపద సృష్టి కేంద్రాన్ని,త్రాగునీరు, మైక్రో ఫిల్టర్లను పనితీరును ఆమె పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మడక గ్రామ పంచాయతీ కార్యదర్శి అనురాధ, పంచాయతీ సిబ్బంది, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## తెలుగుదేశం పార్టీ వీరాభిమానుల భౌతికకాయాలకు నివాళులర్పించిన సోమిరెడ్డి.

**పొదలకూరు (పెన్ పవర్) జూన్ 28**

పొదలకూరు మండలం బిరదవోలు చెర్లోపల్లిలో తెలుగుదేశం పార్టీ వీరాభిమానులు మన్నూరు కృష్ణంనాయుడు, అన్నంగి రమణయ్య భౌతికకాయాలకు నివాళులర్పించిన సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి. తెలుగుదేశం పార్టీ అంటే ఎనలేని అభిమానం చూపించే ఇద్దరూ ఒకే రోజు ప్రాణాలు కోల్పోవడం బాధాకరం. మన్నూరు కృష్ణంనాయుడు, అన్నంగి రమణయ్య ఆత్మలకు శాంతి చేకూరాలని, వారి కుటుంబసభ్యులకు మనోధైర్యం ప్రసాదించాలని భగవంతున్ని ప్రార్థిస్తున్నానన్న సోమిరెడ్డి.





# పీవీ నరసింహారావు జీవిత ఆశయాన్ని నేటి రాజకీయ నాయకులు నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలి







**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, మచిలీపట్నం, జూన్, 28**

స్థితప్రజ్ఞుడు, గొప్ప రాజనీతిజ్ఞుడు అయిన స్వర్గీయ మాజీ మన ఎకైక తెలుగు ప్రధానమంత్రి పీవీ నరసింహారావు జీవిత ఆశయాన్ని, స్ఫూర్తిని నేటి రాజకీయ నాయకులు, నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు, కృష్ణాజిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్, గొర్రెపాటి గోపీచంద్ అన్నారు. శనివారం స్వర్గీయ మన మాజీ ప్రధానమంత్రి పీవీ నరసింహారావు 104 వ జయంతి సందర్భంగా, విగ్రహ కమిటీ కార్యదర్శి, పి. వి. ఫణి కుమార్ ఆధ్వర్యంలో మచిలీపట్నంలోని మెయిన్ రోడ్డు, ప్రధాన పార్క్ పక్కన గల, స్వర్గీయ మాజీ ప్రధానమంత్రి పీవీ నరసింహారావు కాంస్య విగ్రహానికి తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు, కృష్ణాజిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్, గొర్రెపాటి గోపీచంద్, మున్సిపల్ మాజీ చైర్మన్, మోటమర్రి వెంకట బాబా ప్రసాద్, జనసేన పార్టీ నాయకుడు, గడ్డం రాజు,బిజెపి నాయకులు, ధూళిపాళ్ల శ్రీరామచంద్రమూర్తి , కూటమి నాయకులు, కార్యకర్తలు, వివిధ సంఘాల నాయకులు స్వర్గీయ పీవీ నరసింహారావు కాంస్య విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి ఆ మహనీయుడు చేసిన సేవలను గుర్చి మాట్లాడుతూ.... ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా, మన ఎకైక తెలుగు ప్రధానమంత్రిగా, మన దేశానికి, మన రాష్ట్రానికి చేసిన సేవలు మరువలేనివి అంటు, ఆమహనీయుని కాంస్య విగ్రహానికి పూలమాలలు వేసి, ఆ మహనీయుని పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని కొద్దిసేపు మౌనం పాటించి, స్వర్గీయ పీవీ నరసింహారావు దేశానికి, మన రాష్ట్రానికి చేసిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. మచిలీపట్నం తో స్వర్గీయ పీవీ నరసింహారావుకు ఎంతో సత్సంబంధాలు ఉన్నాయని అన్నారు. పరిపాలనా రంగంలో సంస్కరణలకు ఆద్యుడిగా, మానవీయ ముఖం గల ఆర్థిక సంస్కరణల రూపశిల్పిగా స్వర్గీయ పీవీ నరసింహారావు, ఈనాటికీ ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయారు అన్నారు. స్వర్గీయ మన తెలుగు ప్రధానమంత్రి పీవీ నరసింహారావు సంస్కరణల వల్ల మనదేశంలో సాఫ్ట్వేర్ రంగం అనూహ్యంగా పెరిగి డాలర్ల రూపంలో ఆదాయం పెరిగింది అన్నారు. విదేశీ మారక ద్రవ్యం నిల్వల్లో సురక్షిత స్థాయికి చేరుకున్నాము అన్నారు స్వర్గీయ పీవీ ఆనాడు చేసిన సంస్కరణలు వల్లే నేడు మన భారతదేశం ఈ స్థాయిలో ఉంది అన్నారు. నేటి వైసీపీ పాలకులు మహనీయులను కూడా గౌరవించలేని పరిస్థితిలో ఉన్నారు అన్నారు. స్వతంత్ర సమరయోధుడు మచిలీపట్నం అభివృద్ధికి ఎంతో కృషి చేసిన మహోన్నతమైన వ్యక్తి స్వర్గీయ భోగరాజు పట్టాభి సీతారామయ్య స్మారక భవన నిర్మాణానికి మచిలీపట్నంలో పాలకులు అడ్డు తగలడం సిగ్గుచేటు అన్నారు. స్వర్గీయ పీవీ నరసింహారావు చేసిన కృషి వల్ల నూతన యువతరానికి ఉద్యోగ అవకాశాలు పెరిగాయి అన్నారు. స్వర్గీయ పీవీ నరసింహారావు తెలంగాణ వ్యక్తి అయినప్పటికీ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా పని చేసినప్పుడు కూడా రాష్ట్ర విభజన కోరుకోలేదు అన్నారు. విభజన జరిగితే రాష్ట్రానికి ఎంతో నష్టం వస్తుందని ఆయన ఆనాడే చెప్పారు అన్నారు. సూక్ష్మ బుద్ధి గల రాజకీయ చతురతతో, విశిష్ట గుణ సంపదతో, నిరంతరం అధ్యయన విద్యార్థి లాగా నేర్చుకునే వారు స్వర్గీయ పీవీ నరసింహారావు అన్నారు. ఆయనకి ఉన్నదంతా పేద ప్రజల కోసం ఇచ్చి, ప్రధానమంత్రి స్థాయిలో కూడా ఒక సామాన్య వ్యక్తి లాగా ఉండేవారన్నారు. దక్షిణ భారత ఆత్మ గౌరవ కేతనం మన పీవీ నరసింహారావు అన్నారు. తెలుగువాడిగా స్వర్గీయ పీవీ నరసింహారావు చేసిన సేవలు, రెండు తెలుగు రాష్ట్రాలు భావితరాలకు తెలిసేలాగా కృషి చేయాల్సిన అవసరం ఉందని, రెండు తెలుగు రాష్ట్రాల ప్రభుత్వాలను కోరారు. స్వర్గీయ పీవీ నరసింహారావు పరిపాలన తో పాటు గా, మంచి కవిగా సాహిత్య, సాంస్కృతిక విషయాలపై కూడా ఎక్కువ మక్కువ చూపేవారని అన్నారు. గ్రంథాలు బాగా చదివి రచనలు చేసేవారు స్వర్గీయ పీవీ అన్నారు. స్వర్గీయ పీవీ నరసింహారావు ముఖ్యమంత్రిగా చేసిన పదవీ కాలంలో బలహీన, వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి విశేషంగా కృషి చేయడం జరిగిందన్నారు. జస్వర్గీయ పీవీ నరసింహారావు నాయకత్వంలో అప్పటి శాసనసభలో చారిత్రాత్మకమైన భూ సంస్కరణల చట్టం ఆమోదించడం జరిగింది అన్నారు. ఎన్నో అంతర్జాతీయ వేదికలపై భారతీయ శాంతి సందేశాన్ని స్వర్గీయ పీవీ అందించడంతో, మానవాళి అస్తిత్వానికి ముప్పు తెస్తున్న పలు అంతర్జాతీయ సమస్యలను శాంతియుతంగా పరిష్కరించడంలో కృతకృత్యులు అయినారు స్వర్గీయ మన మాజీ ప్రధాని పి.వి అన్నారు. స్వర్గీయ మన తెలుగు ప్రధానమంత్రి పీవీ నరసింహారావు దేశానికి చేసిన సేవలు ఎన్నో రకాలుగా ఉన్నాయని అవన్నీ కూడా నేటి యువతకు తెలియజేయాల్సిన అవసరం మనందరిపై ఉందని అన్నారు. స్వర్గీయ మన తెలుగు ప్రధానమంత్రి పీవీ నరసింహారావు ప్రధానిగా చేస్తున్నప్పుడు, బీసీ నాయకుడు అప్పటి ఎంపీ కేపీ రెడ్డయ్య యాదవ్ మద్దతునివ్వడం ఎంతో ఆనందం అనిపించిందని, స్వర్గీయ పీవీ తో మాజీ ఎంపీ రెడ్డయ్యకు ఉన్న సత్సంబంధాలు ఎప్పటికీ మరువ లేనివి అని అన్నారు. స్వర్గీయ పీవీ ప్రధానిగా ఉన్న సమయం నుంచే భారతదేశంలో నూతన ఆర్థిక విధానాలు అమల్లోకి వచ్చాయని, వీటి ఫలితంగానే నేడు దేశం అభివృద్ధి దిశలో పురోగమిస్తోందని అన్నారు. మచిలీపట్నంలో స్వర్గీయ పీవీ నరసింహారావు కాంస్య విగ్రహాన్ని మాజీ ఎంపీ కేపీ రెడ్డయ్య ఏర్పాటు చేసి స్వర్గీయ పీవీ నరసింహారావు జయంతులు, వర్ధంతులు ప్రతి సంవత్సరం విగ్రహ కమిటీ ప్రధాన కార్యదర్శి, పి.వి .ఫణి కుమార్ ఆధ్వర్యంలో చేస్తూ భావితరాలకు స్వర్గీయ పీవీ నరసింహారావు జీవిత విశేషాలను తెలియజేయడం ఎంతో ఆనందదాయకం అన్నారు. సమైక్య రాష్ట్ర ముఖ్యమంత్రిగా భూసంస్కరణలను అమలు చేసిన స్వర్గీయ పీవీ నరసింహారావుకు కూడా మన వ్యవసాయక సమాజం ఖచ్చితంగా రుణపడి ఉండాలి అన్నారు. స్వర్గీయ పీవీ ముఖ్యమంత్రి అయ్యాక గ్రామీణ సమాజంలో భూస్వామ్య, పెత్తందారీ తనాన్ని బలహీన పరచాలని నిశ్చయించుకున్నారు. ఆగస్టు 30, 1972లో భూసంస్కరణల చట్టాన్ని రూపొందించి జూన్ 1, 1973 న అమల్లోకి తెచ్చారు అన్నారు. ఎన్నో సంస్కరణలకు ఆద్యం పోసిన స్వర్గీయ పీవీ నరసింహారావు ప్రజలకు, మన దేశానికి చేసిన సేవలు చెప్పుకోవాలంటే అనేకం ఉన్నాయని, అలాంటి మహనీయుని జయంతులు, వర్ధంతులు భావితరాలకు తెలియజేసేలా చేయడం మనందరి కర్తవ్యం అన్నారు స్వర్గీయ పీవీ నరసింహారావు న్యాయవాదిగా కూడా ఎంతో పేరు ప్రఖ్యాతలు తెచ్చుకున్నారు అన్నారు. స్వర్గీయ పీవీ నరసింహారావు ఏ రంగంలో పనిచేసిన సాహిత్య, సాంస్కృతిక విషయాలపై మక్కువ చూపేవారు అన్నారు. స్వర్గీయ పీవీ నరసింహారావు గ్రంథాలు బాగా చదివేవారని, రచనలు చేసేవారని అన్నారు. స్వర్గీయ పీవీ నరసింహారావు మన ఏకైక తెలుగు ప్రధానిగా 1991 జూన్ 21న ప్రధానమంత్రి పదవి చేపట్టి, క్షీణ దిశలో ఉన్న దేశ ఆర్థిక వ్యవస్థను మెరుగుపరిచిన మహోన్నతమైన వ్యక్తి అన్నారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, గొర్రెపాటి గోపీచంద్, మోటమర్రి వెంకట బాబా ప్రసాద్, గడ్డం రాజు, ధూళిపాల శ్రీరామచంద్రమూర్తి, పి. వి. ఫణి కుమార్ లతోపాటుగా మార్కెట్ యార్డ్ చైర్మన్, , కుంచే నాని, గుమ్మడి విద్యాసాగర్, న్యాయవాది, పుప్పాల ప్రసాద్, సురిశెట్టి హరికృష్ణ, లంకి శెట్టి నీరజ, ఎన్ .వసంతకుమారి, బడుగు ఉమాదేవి, బ్రాహ్మణ సంఘం నాయకులు,, మోపర్తి సుబ్రమణ్యం, కాళీపట్న పు రఘు, వేమూరి నాగసాయి శర్మ, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా వ్యాప్తంగా కేంద్ర ప్రాయోజిత పథకాల అమలు, మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్






**పెన్ పవర్, గుంటూరు, జూన్. 28.**

గుంటూరు జిల్లా కలెక్టరేట్‌లోని ఎస్ఆర్ శంకరన్ హాల్‌లో జిల్లా అభివృద్ధి సమన్వయ, పర్యవేక్షణ కమిటీ (దిశా) సమావేశం గుంటూరు ఛైర్‌పర్సన్, రాష్ట్ర గ్రామీణాభివృద్ధి, సమాచార ప్రసార శాఖ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ అధ్యక్షతన జరిగింది. జిల్లా వ్యాప్తంగా కేంద్ర ప్రాయోజిత పథకాల అమలు, పురోగతిపై సమీక్షించడంపై సమావేశంలో ప్రధానంగా చర్చించారు. సమీక్షా సమావేశానికి పార్లమెంట్ సభ్యులు, రాజ్యసభ సభ్యులు ఆళ్ల అయోధ్యరామిరెడ్డి హాజరయ్యారు. కత్తెర హెనీ క్రిస్టినా, చైర్‌పర్సన్, జిల్లా ప్రజా పరిషత్, గుంటూరు, బూర్ల రామాంజనేయులు, ఎమ్మెల్యే, ప్రత్తిపాడు, గుంటూరు పశ్చిమ ఎమ్మెల్యే గల్లా మాధవి, తాడికొండ ఎమ్మెల్యే తెనాలి శ్రావణ కుమార్. జిల్లా కలెక్టర్, జిల్లా పరిషత్ సీఈవో, గుంటూరు మున్సిపల్ కమిషనర్, వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో, పెమ్మసాని చంద్రశేఖర్ , కేంద్ర ప్రభుత్వం నిధులు సమకూర్చే ప్రధాన సంక్షేమ పథకాలు మరియు మౌలిక సదుపాయాల ప్రాజెక్టుల ప్రస్తుత స్థితిని అంచనా వేయడానికి శాఖాధిపతులతో (హెచ్ ఓ డి ఎస్) వివరణాత్మక సమీక్ష నిర్వహించారు. పారదర్శకత, జవాబుదారీతనం మరియు అంతర్-విభాగ సమన్వయాన్ని నొక్కి చెబుతూ, ఆలస్యమైన పనులను వేగవంతం చేయాలని మరియు అర్హత కలిగిన లబ్ధిదారులకు సకాలంలో ప్రయోజనాలను అందజేయాలని మంత్రి అధికారులను కోరారు. జాతీయ అభివృద్ధి పథకాల విస్తృత లక్ష్యాలతో జిల్లా స్థాయి ప్రయత్నాలను సమన్వయం చేయవలసిన అవసరాన్ని ఆయన చెప్పారు. రహదారులు, దక్షిణ మధ్య రైల్వేలు, గ్రామీణాభివృద్ధి, ఆరోగ్యం, విద్య, వ్యవసాయం, ఇంధనం, పంచాయతీ రాజ్ వంటి శాఖల అధికారులు ప్రగతి నివేదికలను సమర్పించి అమలు సవాళ్లపై ఆందోళనలను లేవనెత్తారు. సమస్యలను పరిష్కరించడంలో పూర్తి మద్దతు ఇస్తామని మంత్రి హామీ ఇచ్చారు మరియు విభాగాలు సామర్థ్యం, ??సమన్వయం మరియు చేరువను పెంచాలని కోరారు.

# అన్నక్యాంటీన్లను నోడల్ అధికారులు ప్రతి రోజు పర్యవేక్షణ చెయ్యాలి -నగర కమిషనర్ పులి శ్రీనివాసులు

**పెన్ పవర్, గుంటూరు, జూన్. 28.**



క్యాంటీన్లలో ఆహార సరఫరాకి నిర్దేశిత సమయాన్ని పాటించాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు ఆదేశించారు. శనివారం ఆర్టీఓ ఆఫీస్ దగ్గరలోని అన్న క్యాంటీన్ ని కమిషనర్ పరిశీలించి, ఆహారం తీసుకుంటున్నవారితో మాట్లాడి సిబ్బందికి తగు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, అన్న క్యాంటీన్లను నోడల్ అధికారులు ప్రతి రోజు పరిశీలించి, మౌళిక వసతుల కల్పనకు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి రోజు నిర్దేశిత సమయంలో ఆహారం అందించేలా, క్యాంటీన్ పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా అక్షయపాత్ర సిబ్బంది చర్యలు తీసుకోవాలన్నారు. క్యాంటీన్లలో శుభ్రమైన త్రాగునీటిని అందుబాటులో ఉంచాలన్నారు. క్యాంటీన్లలో ఆహార పదార్థాల నాణ్యత, సూచనలను క్యూఆర్ కోడ్ స్కాన్ చేయడం ద్వారా తెలియచేయవచ్చని, క్యూఆర్ కోడ్ పై క్యాంటీన్ కి వచ్చే వారికి తెలియచేయాలన్నారు.

## గుంటూరు జిల్లా పోలీస్ విభాగానికి కారును బహుకరించిన, చలపతి విద్యాసంస్థల అధిపతి చలపతి.ఆంజనేయులు.





**పెన్ పవర్, గుంటూరు, జూన్. 28**

పోలీస్ కార్యాలయంలో గుంటూరు జిల్లా పోలీస్ విభాగానికి చలపతి విద్యాసంస్థల తరపున ఆ సంస్థల అధిపతి, మాజీ ఎమ్మెల్యే చలపతి.ఆంజనేయులు బహుకరించిన "నాలుగు చక్రాల నూతన మహీంద్రా కారు" ను ప్రారంభించిన జిల్లా ఎస్పీ సతీష్ కుమార్, మహేంద్ర కారును అందించిన దాత చలపతి. ఆంజనేయులు కి పేరుపేరున ధన్యవాదములు తెలిపి, పోలీస్ విభానికి కారును బహుకరించడం సంతోషకరమైన విషయం అని భవిష్యత్తులో మరిన్ని సహాయాలను పోలీస్ వారికి అందించి తద్వారా పోలీస్ వారు ప్రజలకు మెరుగైన సేవలు అందించటంలో తోడ్పాటు అందించాలని పిలుపునిచ్చారు. చలపతి విద్యాసంస్థల అధిపతి, చలపతి .ఆంజనేయులు వాహనం యొక్క పత్రాలను, తాళాలను ఎస్పీ కి అందించగా, ఎస్పీ ఆంజనేయులు కి కృతజ్ఞతలు తెలిపినారు. దాతల ద్వారా జిల్లా పోలీస్ విభాగానికి కారుని తీసుకురావడంలో కృషి చేసిన తుళ్లూరు డిఎస్పీ మురళి కృష్ణ ని మరియు తాడికొండ సీఐ వాసు ని ప్రత్యేకంగా అభినందించిన ఎస్పీ .మిగిలిన పోలీస్ అధికారులు కూడా తమ వంతు ప్రయత్నం చేయాలని సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్పీ తో పాటు అదనపు ఎస్పీ(ఏఆర్) ఏ.హనుమంతు , తుళ్లూరు డిఎస్పీ మురళీ కృష్ణ , తాడికొండ సీఐ వాసు , ఆర్ఐలు శ్రీహరి రెడ్డి , తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జరిగిన మైత్రి ఫౌండేషన్ మూడవ వార్షికోత్సవం...








**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, మచిలీపట్నం, జూన్, 28**

మైత్రి ఫౌండేషన్ స్వచ్ఛంద సేవా సంస్థ మూడవ వార్షికోత్సవం శనివారం మచిలీపట్నంలో షార్కి గర్ల్స్ హాస్టల్ ప్రాంగణంలో ఘనంగా నిర్వహించారు. మూడు సంవత్సరాల లో 629 సేవా కార్యక్రమాలు నిర్వహించి మైత్రి ఫౌండేషన్ ప్రజలు మనల్ని పొందిన సేవా సంస్థగా గుర్తింపు పొందిందని మైత్రి ఫౌండేషన్ అధ్యక్షులు ఏ. ఆర్. కే. వరప్రసాద్ అన్నారు. గత మూడు సంవత్సరాలలో రక్తదాన శిబిరాలు, అన్నదాన కార్యక్రమాలు, పేద విద్యార్థులకు పుస్తకాలు బట్టలు ఇచ్చే కార్యక్రమాలు, అనారోగ్యంగా ఉన్న వారికి ఆర్థిక సహాయాలు వంటి సేవా కార్యక్రమాలు స్వచ్ఛందంగా నిర్వహించినట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ఫౌండేషన్ కార్యదర్శి డి రాధాకృష్ణ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన మచిలీపట్నం బార్ అసోసియేషన్మాజీ అధ్యక్షులు లంకిశెట్టి బాలాజీ మాట్లాడుతూ మానవ సేవే" మాధవసేవ" అనే పదానికి నిలువెత్తు నిదర్శనం మైత్రి ఫౌండేషన్ సేవలని అన్నారు. ( గత ఏడాది వరదల సమయంలో తోట్లవల్లూరు విజయవాడలో అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయడం ఆదర్శప్రాయం అని అన్నారు. తల్లి తండ్రి లేని పిల్లలకు చదువు అందించడంలో మైత్రి ఫౌండేషన్ సహకారం మరో లేనిదని అన్నారు. స్టార్ కాలేజీల డైరెక్టర్ శ్రీరామ్ మాట్లాడుతూ కృష్ణా జిల్లాలో ఉత్తమ సేవా సంస్థగా మైత్రి ఫౌండేషన్ సేవలు అందించిందని ప్రతి విద్యార్థిలో లీడర్ షిప్ లక్షణాలు విద్యార్థుల దశ నుండే పెంచుకోవాలని అన్నారు. జిల్లా పోలీస్ కార్యాలయం స్పెషల్ బ్రాంచ్ సబ్ ఇన్స్పెక్టర్ రాజేష్ మాట్లాడుతూ పేదవారి సహాయ సహకారాల కోసం ఏర్పాటు చేసిన మైత్రి ఫౌండేషన్ మూడు సంవత్సరాలలో 629 కార్యక్రమాలు చేయటం ఇతర స్వచ్ఛమైన సంస్థలకు ఆదర్శప్రాయం అని అన్నారు. సీనియర్ జర్నలిస్ట్ వెలుగు ఫౌండేషన్ అధ్యక్షులు చందమామ బాబు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమ ఆర్థిక స్తోమతబట్టి సమాజంలో సేవా కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని, సహాయం అందించడంలోనే నిజమైన తృప్తి ఉంటుందని అన్నారు. పొతేపల్లి మాతృశ్రీ సేవ సంస్థ అధ్యక్షులు డాక్టర్ మల్లికార్జున రావు మాట్లాడుతూ మైత్రి ఫౌండేషన్ సభ్యులు విశాలమైన హృదయంతో అపాత్ర దానం కాకుండా అర్హులైన వారిని ఎంచుకుని సహాయం అందించడం వలన అనేకమంది విద్యార్థులు చదువుకోవటం జరిగిందని తెలియజేశారు. మైత్రి ఫౌండేషన్ సేవా కార్యక్రమాల నిమిత్తం స్టార్ కాలేజీల డైరెక్టర్ శ్రీరామ్ 25 వేల రూపాయలు, మాతృశ్రీ సేవ సంస్థ అధ్యక్షులు డాక్టర్ మల్లికార్జునరావు 20 వేల రూపాయలను అందజేశారు. న్యాయవాది లంకిశెట్టి బాలాజీ రాబోయే క్రిస్మస్ పండుగకు 15 వేల రూపాయలతో విద్యార్థులకు నూతన వస్త్రాలు అందిస్తానని ప్రకటించారు. మైత్రి ఫౌండేషన్ తరపున మచిలీపట్నంలో ఉన్న అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో స్కూలు ఫస్ట్ వచ్చిన 12 మంది విద్యార్థులకు 2,500 రూపాయలు చొప్పున ప్రైజ్ మనీ అందించి సన్మానించారు. 60 వేల రూపాయలు ఖరీదు చేసే నోటు పుస్తకాలను విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మైత్రి ఫౌండేషన్ గౌరవ అధ్యక్షులు ఏ ఆర్ కే వరప్రసాద్, కార్యదర్శి డి రాధాకృష్ణ, ఉపాధ్యక్షులు రిలాక్స్ ప్రసాద్, సంయుక్త కార్యదర్శి దీప్తి అవనిగడ్డ ఫైర్ ఆఫీసర్ సుధాకర్, ఇతర మైత్రి ఫౌండేషన్ సభ్యులు తల్లిదండ్రులు విద్యార్థులు పాల్గొన్నారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.

## మంత్రి లోకేష్ దళితులకు క్షమాపణ చెప్పాలి - దోవా డిమాండ్

**లోకేష్ దగ్గుబాటి చెంచురామయ్య మీకు ఆదర్శనీయిడా.. దోవా గోవర్ధన్**



**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, మచిలీపట్నం, జూన్,28**

1985 జులై 17 న కారంచేడులో 6 మంది మాదిగల ప్రాణాలు తీసి ముగ్గురు మహిళలను చెరిచి, పదుల సంక్యలో మాదిగలను తీవ్ర రక్త గాయాలు చేసి నాటినుండి నేటికి రాష్ట్ర వ్యాప్తంగానే కాకుండా దేశ వ్యాప్తంగా నరరూప రాక్షసుడిగా పేరు గడించిన వ్యక్తి దగ్గుబాటి చెచురామయ్య అని ఆయన విగ్రహాన్ని ఆంధ్రప్రదేశ్ విద్యాశాఖ మంత్రిగా ఉన్న నారా లోకేష్ ఒక విద్యాలయంలో ఆవిష్కరణ చేసి రాష్ట్ర ప్రజలకు దళితులకు మీ ఆదర్శాలను చెప్పకనే చెబుతున్నారా అని కృష్ణాజిల్లా మాల మహానాడు అధ్యక్షుడు దోవా గోవర్ధన్ ప్రశ్నించారు. రాజ్యాంగ పదవుల్లో కొనసాగుతూ ఇలాంటి పనులు చైయ్యొచ్చా. మీ ప్రభుత్వం దళితులకు ఇచ్చే గౌరవం ఇదేనా.. దళితులను ఊచకోత కోసిన వాళ్ళను విగ్రాహాల్లో గౌరవించడం మీకు ఎంతవరకు సమంజసమో చెప్పాలి అన్నారు. కారంచేడు ఘటన దేశాన్ని ఉలిక్కి పడేలా చేసిందని దాని పరియావసానం ఎస్సీ ఎస్టీ అత్యాచార నిరోధక చట్టం 1989 యాక్ట్ దేశమంతా అమల్లోకి వచ్చిందని తెలియదా అంటు నిలదీశారు, అలాంటి వారిని గౌరవించడం సమాజానికి ఏం సందేశం అవుతుందో ఆలోచిచారా అని ప్రశ్నించారు, ఈరోజు కి కారంచేడు ఘటనను ఓ భయానక క్రీడగా ప్రజలు మరచిపోలేదని అలాంటి వారిని కీర్తించే ఈ విధానాలను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు, అందువల్ల రాష్ట్ర విద్యాశాఖ మంత్రి దళిత జాతికి క్షమాపణ చెప్పాలి అని డిమాండ్ చేస్తున్నామన్నారు.

## ఎస్సీ ఎస్టీల సమస్యల పరిష్కారానికి పల్నాడు జిల్లాలో ప్రత్యేక చర్యలు

**పెన్ పవర్ నరసరావుపేట ప్రతినిధి జూన్ 28**

పల్నాడు జిల్లా కలెక్టర్ పి అరుణ్ బాబు జిల్లాలో ఎస్సీ, ఎస్టీల అభ్యున్నతికి ప్రత్యేక చర్యలు చేపట్టారు. అందులో భాగంగా ప్రతి నెల నాలుగో శనివారం నాడు ప్రత్యేకంగా ఎస్సీ ఎస్టీలకు ప్రజా సమస్యల పరిష్కార వేదికను నిర్వహిస్తున్నామన్నారు. ఈ నెల నాలుగో శనివారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో సుదూర ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ అర్జీలను అందించి సమస్యలను తెలియజేశారు. దీనిపై తక్షణమే స్పందించిన జిల్లా రెవెన్యూ అధికారి మురళి సంబంధిత శాఖలకు ఆయా ఫిర్యాదులను అందజేసి సమస్యలను వెంటనే పరిష్కరించవలసిందిగా ఆదేశాలు జారీ చేశారు. నాలుగో శనివారం నాడు నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో సుమారుగా 20 దరఖాస్తులు అందాయి అని అన్నారు.ఈ సందర్భంగా జిల్లా రెవెన్యూ అధికారి మాట్లాడుతు జిల్లాలో వెనుకబడిన వర్గాలు వారి సమస్యలకోసం ప్రత్యేకంగా చొరవ తీసుకోని ప్రతి నెల నాలుగువ శనివారం ప్రత్యేక కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ అవకాశం ప్రజలు ఉపయోగించుకోవాలి కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## యువత నైపుణ్యం పెంచుకొని జాతీయ స్థాయికి ఎదగాలి

**నియోజకవర్గ యువనాయకులు మండలి వెంకట్రామ్ ఆకాంక్ష**

**తీర ప్రాంతాల గ్రామాల నుండి క్రీడాకారులు జాతీయ స్థాయికి చేరుకోవాలి : చిలకలపూడి పాపారావు**

**పాలకాయతిప్ప ప్రీమియర్ లీగ్ విజేత హంసలదీవి**

**మొదటి బహుమతి రూ.15వేలు అందించిన చైర్మన్ చిలకలపూడి పాపారావు**

**పెన్ పవర్ చల్లపల్లి జూన్ 28**



యువత నైపుణ్యం పెంచుకొని జాతీయ స్థాయికి ఎదగాలని నియోజకవర్గ యువనాయకులు మండలి వెంకట్రామ్ ఆకాంక్ష వ్యక్తం చేశారు. శనివారం కోడూరు మండల పరిధిలోని పాలకాయ తిప్ప సముద్ర తీరాన అటవీ శాఖ సహకారంతో గత 20 రోజుల నుండి పాలకాయతిప్ప ప్రీమియర్ లీగ్ మండల స్థాయి క్రికెట్ పోటీలు ఉత్సాహంగా జరిగాయి. శనివారం హంసలదీవి-పాలకాయతిప్ప జట్ల మధ్య ఫైనల్ మ్యాచ్ జరిగింది. ఫైనల్లో హంసలదీవి టీమ్ విజేతగా నిలిచింది. రెండో బహుమతి రూ.పది వేలు, మూడో బహుమతి రూ.ఏడు వేలు అందచేశారు. విజేత జట్టుకు ఆంధ్రప్రదేశ్ అగ్నికుల క్షత్రియ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ చిలకలపూడి పాపారావు మొదటి బహుమతి రూ.15వేలు, రన్నర్ పాలకాయతిప్ప జట్టుకు సిహెచ్ బాలయ్య రూ.పది వేలు, మూడో స్థానం పొందిన సాలెంపాలెం జట్టుకు సిహెచ్.ఆంజనేయులు రూ.ఏడు వేలు అందించారు. విజేతలకు మండలి వెంకట్రామ్, చిలకలపూడి పాపారావు చేతులమీదుగా బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా చిలకలపూడి పాపారావు మాట్లాడుతూ తీర ప్రాంత గ్రామాల నుండి క్రీడాకారులు అంతర్జాతీయ స్థాయిలో రాణించాలని చిలకలపూడి పాపారావు అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ కమిటీ చైర్మన్ దేవనబోయిన వెంకటేశ్వరరావు, ఘంటసాల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తోట కనకదుర్గ, మండల జనసేన పార్టీ అధ్యక్షులు మర్రె గంగయ్య, జనసేన జిల్లా కార్యదర్శి కొండవీటి సునీత, కోడూరు పట్టణ అధ్యక్షులు కోట రాంబాబు, అంద్రాజు శ్రీనివాసరావు, చిలకలపూడి నారాయణ రావు, పూతబోయిన కరుణ కుమార్, పూతబోయిన సీతారత్న సాయిబాబు, కాగిత రామారావు, రెడ్రౌతు కృష్ణబాబు, కూరాకుల చంద్రశేఖర్, కొక్కిలిగడ్డ సముద్రాలు, టీసీ ఇజ్జినేని శివాజీ, చంద్రయ్య, చెన్ను వెంకటేశ్వరరావు, చెన్ను అర్జునరావు, కొక్కిలిగడ్డ తానేష్, చెన్ను నాగ పోతురాజు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## పూర్తి పారదర్శకంగా మహిళా పోలీసుల బదిలీల ప్రక్రియ - జిల్లా ఎస్పీ ఆర్. గంగాధరరావు.









**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, మచిలీపట్నం, జూన్, 28:**

రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన నియమ నిబంధనల అనుగుణంగా పూర్తి పారదర్శకంగా కౌన్సిలింగ్ నిర్వహించి మహిళా పోలీసుల యొక్క బదిలీ ప్రక్రియ జరుగుతుందని జిల్లా ఎస్పీ శ్రీ ఆర్.గంగాధరరావు, ఐపీఎస్. అన్నారు. సాధారణ బదిలీల్లో భాగంగా ఈరోజు ఎన్టీఆర్ జిల్లా మరియు ఏలూరు జిల్లాలకు చెందిన మహిళా పోలీసుల యొక్క బదిలీ ప్రక్రియ జిల్లా పోలీస్ కార్యాలయ ఆవరణలో గల పిజిఆర్స్ సమావేశ మందిరం నందు నిర్వహించడం జరిగింది. ఈ బదిలీలలో ముందుగా కౌన్సిలింగ్ నిర్వహించి వారు కోరుకున్న ప్రదేశాలకు బదిలీ చేసేలా చర్యలు చేపట్టారు. ఈరోజు మొత్తం 530 మంది మహిళా పోలీసులకు కౌన్సిలింగ్ నిర్వహించారు. ఎస్పి మాట్లాడుతూ..రాష్ట్ర ప్రభుత్వం చేసిన ఆదేశాల మేరకే మహిళా పోలీసుల యొక్క బదిలీ ప్రక్రియ నిర్వహించడం జరుగిందని ఇది పూర్తి పారదర్శకంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈరోజు నిర్వహించిన బదిలీల్లో మ్యూచువల్ ట్రాన్స్ఫర్, స్పౌస్ కోట, దివ్యాంగులకోట, మరియు ఆరోగ్య సమస్యల ప్రాతిపదికన బదిలీలు చేపట్టడం జరిగింది. బదిలీలు కోరుకునేవారు తమ స్వగ్రామం, వార్డు ఉండే సచివాలయం మినహా ఇతర సచివాలయాలు కోరుకోవాలని, ఖాళీల వారీగా ఉన్న సచివాలయాల ఆప్షన్లను డిస్ప్లే నందు ఉంచగా వాటిలో మీరు ఎన్నుకున్న ఆప్షన్ల ఆధారంగా బదిలీలు చేయడం జరుగుతుందని తెలిపారు.

## సంక్షేమ పథకాలు అందించడమే కూటమి ప్రభుత్వ ధ్యేయం - టిడిపి శ్రేణులు







**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్,మచిలీపట్నం, జూన్, 28:**

ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించడమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని తెలుగుదేశం పార్టీ నాయకులు అన్నారు. ఈ మేరకు పెడన పట్టణంలో విఘ్నేశ్వర ప్రార్థన మందిరంలో 2,3, వార్డుల సంస్థాగత ఎన్నికల సమావేశం పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు యక్కల. శ్యామల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సమావేశానికి నియోజకవర్గ పరిశీలకడు సునీల్ కుమార్, పట్టణ పరిశీలకులు మురళి ముఖ్య అతిథిలుగా హాజరయ్యారు. ఈ సమావేశంలో రెండు వార్డుల నూతన అధ్యక్ష కార్యవర్గ సభ్యులను ఎన్నుకొని దుస్సళావతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమానికి గుడివాడ నుండి రాష్ట్ర కళింగ సాధికారిక సమితి సభ్యులు దిలీప్, కూటమి నాయకులు జల్లూరి రాధాకృష్ణ గుప్తా, వార్డు ఇన్చార్జ్ కమ్మగంటి వెంకటేశ్వర రావు, యర్రా. నాగరాజు, పరసా. జితేంద్ర, కుర్షిద్ బేగం, పులి. రవీంద్రనాథ్, వెలిగట్ల ప్రసాద్, బూసం. ఆగష్టయ్య, పిచ్చుక విజయ్, నల్ల సాయిబాబు, సింగరాజు ప్రకాష్ రావు, యర్రా. సుధాకర్ రావు తదితరులు పాల్గొన్నారు.

## ఆకతాయిల ఆటలకు అడ్డుకట్ట వేస్తున్న పట్టణ ఎస్సై విజయ్ కుమార్

**విద్యార్థిని, బాలికల పట్ల ఎవరైన పోకిరిలు అసభ్యంగా ప్రవర్తిస్తే మాకు తెలియజేయండి**

**ఉమెన్ ఎస్సై చంద్రావతి**





**పెన్ పవర్ బ్యూరో బాపట్ల జూన్ 28**

పాఠశాల కళాశాల వద్ద ప్రత్యేక డ్రైవ్ రాష్ డ్రైవింగ్ చేసే వారిపై ప్రత్యేక నిఘా సెల్ ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేస్తున్న వారికి ప్రత్యేక కౌన్సిలింగ్ మైనర్లు ద్విచక్ర వాహనాలు నడపరాదు బాపట్ల డిఎస్పి రామాంజనేయులు ఆదేశాల మేరకు బాపట్ల పట్టణ సీఐ రాంబాబు పర్యవేక్షణలో శనివారం సూర్యలంక రోడ్డులోని ప్రభుత్వ జూనియర్ కళాశాల వద్ద బాపట్ల పట్టణ ఎస్సై విజయ్ కుమార్, ఉమెన్స్ ఎస్సై చంద్రావతి ఆకతాయిలపై ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు బాపట్ల పట్టణంలో యువకులు ద్విచక్ర వాహనాలపై రాష్ డ్రైవింగ్ చేస్తున్న వారిపై నంబర్ ప్లేట్లు లేకుండా వాహనాలు నడుపుతున్న వారిపై జరిమాన విధించారు ఈ సందర్భంగా పట్టణ ఎస్ఐ విజయ్ కుమార్ మాట్లాడుతూ పట్టణంలో యువకులు రాష్ డ్రైవింగ్ చేసిన సెల్ఫోన్ మాట్లాడుతూ వాహనాలు నడిపిన కళాశాల వద్ద పాఠశాల వద్ద ఎవరైనా విద్యార్థినిలను, బాలికలను ఎవరైనా ఇబ్బందులకు గురి చేస్తే సహించేది లేదని పట్టణ ఎస్ఐ విజయ్ కుమార్ సూచించారు ద్విచక్ర వాహనాలకు తప్పనిసరిగా నెంబర్ ప్లేట్లు ఉండాలని వాహనదారులకు సూచించారు ఈ సందర్భంగా పట్టణ ఉమెన్స్ చంద్రావతి మాట్లాడుతూ ఉమెన్ ఎస్సై చంద్రావతి పాఠశాల,కళాశాల విద్యార్థినీలను కలిసి ప్రత్యేకంగా వారి సమస్యలేమన్నా ఉన్నాయా లేదా అని ప్రత్యేకంగా అడిగి తెలుసుకున్నారు. ఆకతాయిల పట్ల ఏమైనా పాఠశాల నుండి ఇంటికి వెళ్లేటప్పుడు మార్గమధ్యలో ఎవరైనా ఆకతాయిలు వేధిస్తున్నట్లు ఉన్న మాకు తెలియజేయాలని పట్టణ ఎస్ఐ చంద్రావతి విద్యార్థినిలకు సూచించారు.

# రాష్ట్రంలోని పొగాకు మొత్తం కొనాలని సీఎం ఆదేశించారు

రైతులకు నష్టం లేకుండా చూడాల్సిన బాధ్యత.. అధికారులు, వ్యాపారులదే : ప్రత్తిపాటి.

ప్రభుత్వం ఇప్పటికే పొగాకు రైతులకు రూ.300 కోట్ల వరకు చెల్లించింది : ప్రత్తిపాటి

చీరాల-పిడుగురాళ్ల హైవే విస్తరణకు భూములిచ్చే రైతులకు నష్టం జరగనివ్వను : ప్రత్తిపాటి







**చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, జూన్ 28:**

చిలకలూరిపేట: ప్రభుత్వాన్ని కోరిన వెంటనే వ్యవసాయమంత్రి అచ్చెన్నాయుడు... జిల్లా అధికార యంత్రాంగం స్పందించి చిలకలూరిపేటలో బర్లీ పొగాకు కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేశారని ప్రత్తిపాటి తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న పొగాకు నిల్వల్ని రైతులవద్ద నుంచి పూర్తిగా క్లియర్ చేయాలని ఇప్పటికే ముఖ్యమంత్రి అధికారులకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారని ప్రత్తిపాటి చెప్పారు. శనివారం స్థానిక మార్కెట్ యార్డ్ లో మార్క్ ఫెడ్ పొగాకు కొనుగోలు కేంద్రం ప్రారంభించి, రైతులతో మాట్లాడారు. అనంతరం ప్రభుత్వం నుండి సబ్సిడీ తో డ్రోన్ ను లబ్ధిదారులకు అందజేసి, పనితీరును పరిశీలించారు. అనంతరం ప్రత్తిపాటి రైతులు.. వ్యాపారుల్ని ఉద్దేశించి మాట్లాడారు. ప్రభుత్వం ఇప్పటికే పొగాకు కొనుగోళ్ల నిధులు రూ.300కోట్లవరకు విడుదల చేసిందన్నారు. రైతులు వచ్చే ఏడాది పొగాకు సాగు చేపట్టకూడదని, కంపెనీలు కొనుగోలు చేయకుండా గతేడాది మోసించినందున ఇకపై రైతులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ప్రత్తిపాటి సూచించారు. పొగాకు కేంద్రాలకు తీసుకొచ్చే బేళ్లను ఏ గ్రేడ్ కు ఆ గ్రేడ్ వర్గీకరించి రైతులు జాగ్రత్తగా తీసుకురావాలని, అప్పుడే మంచి ధర లభిస్తుందని ప్రత్తిపాటి సూచించారు. గ్రేడ్ లుగా వర్గీకరించకుండా అంతా కలిపి తీసుకొచ్చి.. మరలా యావరేజ్ ధర లభించిందని రైతులు ఆందోళన వ్యక్తంచేస్తే ఉపయోగం లేదన్నారు. క్వాలిటీని బట్టి కిలో రూ.90.. రూ.120కి కొనాలని ఇప్పటికే అధికారులు, వ్యాపారులకు ప్రభుత్వం స్పష్టమైన ఆదేశాలు ఇచ్చిందని ప్రత్తిపాటి తెలిపారు. చిలకలూరిపేట సహా మొత్తం మూడు మండలాల పరిధిలో 99వేల క్వింటాళ్ల పొగాకు ఉందని, రైతులవద్ద ఉన్న మొత్తం పంటను మార్క్ ఫెడ్ ద్వారా అధికారులు పూర్తిగా కొనాలని ప్రత్తిపాటి సూచించారు. పల్నాడు జిల్లా కలెక్టర్ అరుణ్ బాబుకు రైతులకు న్యాయం చేయాలనే తపన ఉందని, రెండో కొనుగోలు కేంద్రాన్ని చిలకలూరిపేటలో ఏర్పాటు చేయాలని చెప్పిన వెంటనే ఆచరణలో పెట్టారని ఎమ్మెల్యే ప్రశంసించారు.

**రోడ్డు నిర్మాణానికి భూములిచ్చే రైతులు నష్టపోవడానికి వీల్లేదు...**

జాతీయ.. రాష్ట్రరహదారుల నిర్మాణం..విస్తరణకు, ఇతర అభివృద్ధి కార్యక్రమాలకు భూములు.. భవనాలు ఇచ్చే రైతులు, యజమానులు ఎవరూ నష్టపోవడానికి వీల్లేదని ప్రత్తిపాటి తేల్చిచెప్పారు. చీరాల-పిడుగురాళ్ల హైవే విస్తరణకు భూములిచ్చే రైతులకు కూడా గతంలో బైపాస్ నిర్మాణానికి భూములిచ్చిన రైతులకు ఇచ్చినట్టే పరిహారం అందించాలని ప్రత్తిపాటి స్పష్టంచేశారు. గంగన్నపాలెం, పసుమర్రు రైతులకు కలెక్టర్ తప్పకుండా న్యాయం చేస్తారని, అవసరమైతే ప్రభుత్వంతో మాట్లాడి రైతులకు కచ్చితంగా న్యాయం జరిగేలా చూస్తానని ప్రత్తిపాటి తెలిపారు.

**ఎమ్మెల్యేకు రైతు సమస్యలపై మంచి అవగాహన ఉంది : కలెక్టర్ అరుణ్ బాబు**

ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు రైతుల్ని ఆదుకోవాలన్న సదుద్దేశంతో చిలకలూరిపేటలో పొగాకు కొనుగోలు కేంద్రం ఏర్పాటుకు ప్రత్యేకశ్రద్ధ తీసుకున్నారని కలెక్టర్ అరుణ్ బాబు తెలిపారు. ఎమ్మెల్యే ప్రత్తిపాటికి రైతుల సమస్యలపై మంచి అవగాహన ఉందన్నారు. రైతుల కు నష్టంలేకుండా వ్యాపారులు పొగాకు కొనాలని, రైతాంగంకూడా నాణ్యత ప్రమాణాలకు తగినట్టుగా బేళ్లను కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని కలెక్టర్ సూచించారు. తేమశాతం కూడా 20శాతం కంటే ఎక్కువగా లేకుండా చూడాలన్నారు. వ్యాపారులు కూడా సహృదయంతో రైతులకు నష్టం లేకుండా మంచి ధర ఇవ్వాలని కలెక్టర్ సూచించారు. కార్యక్రమంలో జీ.డీ.సీ.ఎం.ఎస్ చైర్మన్ హరిబాబు నాయుడు, జిల్లా కలెక్టర్ అరుణ్ బాబు, మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని, కూటమినేతలు నెల్లూరి సదాశివరావు, షేక్ టీడీపీ కరీముల్లా, జవ్వాజి మధన్ మోహన్, కామినేని సాయిబాబు, వీర రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, గుర్రం నాగపూర్ణ చంద్రరావు, అంబటి సాంబాబు, మద్దుమలా రవి, అగ్రికల్చర్ అధికారులు, మార్క్ ఫెడ్ అదికారులు, కూటమి నాయకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలి



**వేటపాలెం,పెన్ పవర్,జూన్ 28**

వేటపాలెం మండలం ఎంఈఓ ఆఫీసు నందు మండల విద్యాశాఖ అధికారుల ఆధ్వర్యంలో సీఆర్పీలు , ఐఆర్టీలు, పి టి ఐ డబ్ల్యు లు మరియు అంగనవాడి ఉపాధ్యాయినీ లతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మండల విద్యాశాఖ అధికారులు జె వి సుబ్బయ్య గారు, ఐ పురుషోత్తం గారు సీఆర్పీలు, ఐఆర్టీలు, పి టి ఐ డబ్ల్యు లను ఉద్దేశించి మాట్లాడుతూ మండలంలోని ఐదు సంవత్సరములు నిండిన విద్యార్థుల వివరాలను సేకరించి, ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని, తద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెంచాలని, అందుకోసం మండలంలోని ఉపాధ్యాయుల సహకారం తీసుకొని ప్రభుత్వ పాఠశాలల ను బలోపేతం చేయాలని కోరారు.

## 'మహా న్యూస్' ప్రధాన కార్యాలయంపై దాడి అమానుషం : ఏపీ బీసీ సంక్షేమ సంఘం అధికార ప్రతినిధి బాదుగున్నల శ్రీను

**పెన్ పవర్, నరసరావుపేట ప్రతినిధి, జూన్, 28 :**




తెలుగు రాష్ట్రాల్లో ఫోన్ టాపింగ్ జరిగిన విషయం ప్రధాన అంశంగా ఉన్న సందర్భంలో, సిట్ అధికారులు విచారిస్తున్న విధానాన్ని, మహా న్యూస్ ఛానల్ ప్రజల ముందుకు తీసుకొచ్చిన సందర్భంలో, బి.ఆర్.ఎస్. రాజకీయ పార్టీకి చెందిన నాయకులు మహా న్యూస్ స్టూడియో పై దాడి చేసి, విధ్వంసం చేయటం అత్యంత దారుణమని, మీడియా సంస్థపై భౌతిక దాడులకు పాల్పడి విధ్వంసం సృష్టించడం అమానుషం అని ఏపీ బీసీ సంక్షేమ సంఘం అధికార ప్రతినిధి బాదుగునుల శీను అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల కోసం నిరంతరం పని చేసే మీడియా గొంతును నొక్కే ఇలాంటి ప్రయత్నాలను ఎవరు సహించకూడదని, బెదిరింపులు, దాడులతో పత్రికా స్వేచ్ఛను అణచివేసే ధోరణి సరికాదని, మీడియా సంస్థలు ప్రసారం చేసే కథనాలపై ఏమైనా అభ్యంతరాలు ఉంటే, వాటిని సరిచేసుకునేందుకు చట్టబద్ధమైన, ప్రజాస్వామ్య మార్గాలు ఉన్నాయని అన్నారు. మహా న్యూస్ ఛానెల్‌పై జరిగిన ఈ విధ్వంసాన్ని తెలుగు ప్రజలు ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా ఖండించాలని, మహా న్యూస్ యాజమాన్యానికి, సిబ్బందికి, జర్నలిస్టులకు తన సంఘీభావం తెలుపుతున్నానని, దాడిలో పాల్గొన్న నిందితులపై వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలని, అలాగే ఇలాంటివి పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని తెలంగాణ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసారు.

## అసైన్డ్ భూముల్లో నిర్వహిస్తున్న అక్రమ మట్టి తవ్వకాలను అడ్డుకున్న జనసేన ఉమ్మడి గుంటూరు జిల్లా అధ్యక్షుడు గాదె వెంకటేశ్వరరావు



**చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, జూన్ 28**

జనసేన కూటమి ప్రభుత్వంలో భాగస్వామిగా ఉన్నా ప్రజాహితం కోసం అధికారులు చేసే తప్పులను ప్రశ్నిస్తామని,అక్రమాలను అడ్డుకుంటామని జనసేన ఉమ్మడి గుంటూరు జిల్లా అధ్యక్షుడు గాదె వెంకటేశ్వరరావు అన్నారు.జనసేన నేతలతో కలసి ఆయన యడ్లపాడు మండలం చంగిస్ ఖాన్ పేట పంచాయతీ పరిధిలోని అసైన్డ్ భూముల్లో నిర్వహిస్తున్న అక్రమ మట్టి తవ్వకాలను శనివారం అడ్డుకున్నారు.ఘటనా స్థలంలో మట్టి తరలిస్తున్న టిప్పర్ డ్రైవర్లను మట్టిని ఎక్కడికి తరలిస్తున్నారో ప్రశ్నించగా తమకు తెలియదని చెప్పారు.ఈ సందర్భంగా వెంకటేశ్వరరావు విలేకరులతో మాట్లాడుతూ అక్రమ మట్టి తవ్వకాలపై స్థానికుల ఫిర్యాదు మేరకు ఘటనా స్థలానికి వచ్చి పరిశీలించినట్లు చెప్పారు. ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమ తవ్వకాలు జరుపుతున్న పరిసరాలు తమను చూసి అక్రమార్కులు తవ్వకాలు నిలిపివేసినట్లు చెప్పారు.అసైన్డ్, అటవీ భూములు ఎకరాల విస్తీర్ణంలో చెరువులు గా మారాయన్నారు. ఓ పక్క కూటమి ప్రభుత్వం స్థానికంగా ఉన్న కొండవీడును పర్యాటకంగా అభివృద్ధి చేస్తుంటే.. మైనింగ్ మాఫియా అక్కడి పర్యావరణానికి తీవ్రంగా నష్టం చేస్తున్నారని విమర్శించారు.ఘటనపై యడ్లపాడు తహసీల్దార్ విజయశ్రీకు ఫోన్లో సమాచారం అందించగా తాను 10 నిమిషాల్లో ఘటనా స్థలానికి వస్తానని, మట్టి తరలిస్తున్న టిప్పర్ల తాళాలను స్వాధీనం చేసుకోమని చెప్పారని,గత వైకాపా ప్రభుత్వ దుర్మార్గపు పాలన వాసనలు ప్రభుత్వం మారినా ఇంకా పోలేదన్నారు.అధికారులు ప్రజల కోసం పని చేయాలే తప్ప అక్రమార్కుల కోసం కాదన్నారు.అక్రమాలపై ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్కు ఫిర్యాదు చేస్తామన్నారు.అనంతరం టిప్పర్ల డ్రైవర్ల నుంచి స్వాధీనం చేసుకున్న తాళాలను స్థానిక వీఆర్వోకు అప్పగించారు. కార్యక్రమంలో జనసేన చిలకలూరిపేట ఇంఛార్జి తోట రాజారమేష్ జనసేన నేతలు షేక్ సుబానీ,రామారావు, హనుమంతరావు,పఠాన్ ఖాధర్బాషా, జ్యోతి, బాలు,శరత్, లీలా కిషోర్, షేక్ మునీర్ హసన్ తదితరులు పాల్గొన్నారు.

## అసిస్టు సౌజన్యంతో పదో వార్డులో నూతన బోరు పంపు ఏర్పాటు: వార్డు కౌన్సిలర్ బేరింగ్ మౌలాలి

**చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, జూన్ 28:**

నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత మాజీ మంత్రి స్థానిక శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు ఆదేశాల మేరకు అసిస్టు సౌజన్యంతో పట్టణంలో 10 వ వార్డు పరిధిలోని బెల్జియం కంపెనీ ప్రక్కన ఉన్న ప్రజలకి నీరు అందించే లక్ష్యంగా బోర్ వెయ్యడం జరిగిందనీ వార్డు కౌన్సిలర్ బేరింగ్ మౌలాలి తెలిపారు.ఈ కార్యక్రమంలో వార్డు తెలుగుదేశం పార్టీ నాయకులు అబ్దుల్ మజీద్ షేక్ కరిముల్లా, మహ్మద్ రఫీ, షేక్ ధరియావలి తాజు,బాజీ తదితరులు పాల్గొన్నారు.



## మైక్రో ప్లాస్టిక్ భూతాన్ని తరిమేద్దాం, జనసేనపార్టీ అధికార ప్రతినిధి ఆళ్ళ హరి



**పెన్ పవర్, గుంటూరు, జూన్. 28.**

ప్రపంచ మానవళితో పాటూ జీవ జాతులకు సూక్ష్మ ప్లాస్టిక్ రేణువులు ప్రాణాపాయంగా మారాయని , మనిషి చుట్టూతా విష వలయాన్ని , శరీరం లోపల అనారోగ్య విలయాన్ని సృష్టిస్తున్న మైక్రో ప్లాస్టిక్ భూతాన్ని అందరం కలిసికట్టుగా తరిమేద్దామని కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ పిలుపునిచ్చారు. ప్రజారోగ్యాన్ని , పర్యావరణాన్ని ప్రమాదంలోకి నెడుతున్న ప్లాస్టిక్ భూతం మనకొద్దు అంటూ జిల్లా జనసేనపార్టీ అధికార ప్రతినిధి ఆళ్ళ హరి రూపొందించిన గోడప్రతులను శనివారం జిల్లా కలెక్టర్ కార్యాలయం ఆవరణలోని శంకరయ్య హాల్ లో శాసనసభ్యులు, కలెక్టర్ లతో కలిసి అయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పెమ్మసాని చంద్రశేఖర్ మాట్లాడుతూ ప్లాస్టిక్ వ్యర్ధాలతో ప్రజలు ఎన్నో ఆరోగ్య సమస్యలు ఎదురుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. , ప్లాస్టిక్ సూక్ష్మ రేణువులు మనిషి శరీరాన్ని క్యాన్సర్ రూపంలో చిదిమేస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు , ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లు ప్లాస్టిక్ వ్యర్థ్యాలపై ప్రత్యేక కార్యాచరణ రూపొందిస్తున్నారని వారి స్ఫూర్తితో ప్రతీ ఒక్కరూ పర్యావరణ పరిరక్షణలో భాగస్వామ్యులు కావాలని పెమ్మసాని చంద్రశేఖర్ అన్నారు. శాసనసభ్యులు గళ్ళా మాధవి , బూర్ల రామాంజనేయులు, తెనాలి శ్రవణ్ కుమార్ లు మాట్లాడుతూ గతంలో ప్లాస్టిక్ వ్యర్ధాలు చెత్తలోనో , నీటిలోనో కనిపించేవని , ఇప్పుడు అవి గాలి , నీరు , మట్టి , వాతావరణం రూపంలో మనిషి శరీరంలోకి చేరుతుండటం కలవరపెడుతుందన్నారు. భోజనాలకు , ఆహార పదార్ధాల ప్యాకింగ్ కు అరటి ఆకులు , పేపర్ వాడాలని సూచించారు. వీటి వల్ల ఎలాంటి హానీ ఉండదన్నారు ఇవి భూమిలో వంద శాతం కలిసిపోతాయని వారు తెలిపారు. ప్లాస్టిక్ వస్తువుల వినియోగాన్ని ప్రజలు సాధ్యమైనంతగా తగ్గించుకోవాలని జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి ప్రజల్ని కోరారు. ప్లాస్టిక్ కి బదులుగా గాజు , సిరామిక్ , స్టీల్ పత్రాలను వాడాలని ఆమె కోరారు. వన్ యూజ్ ప్లాస్టిక్ వల్ల కలిగే అనర్ధాలపై ప్రజలకు వివిధ మాద్యమాల ద్వారా వివరిస్తున్నామని నగరపాలక సంస్థ కమీషనర్ పులి శ్రీనివాస్ అన్నారు. ప్లాస్టిక్ కవర్లను అమ్ముతున్న వారిపై చట్టప్రకారం చర్యలకు సైతం వెనుకాడబోమన్నారు. ప్లాస్టిక్ భూతాన్ని భూస్థాపితం చేసేందుకు ప్రజలు కూడా పూర్తిస్థాయిలో మద్దతు ఇవ్వాలని పులి శ్రీనివాస్ అన్నారు. కార్యక్రమంలో ముత్తినేని రాజేష్ , మువ్వా వేణుబాబు , నన్నే , కూరంగి శ్రీను , వడ్డే సుబ్బారావు, కదిరి సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.

## రాజకీయ ఠీవి -మన తెలుగు బిడ్డ పి.వి



**చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, జూన్ 28:**

చిలకలూరిపేట:మేదస్సు, జ్ఞానం, పరిపాలనా దక్షత, బహుభాషా కోవిదత్వంతో రాజకీయ రంగంలో తాను అలంకరించిన ప్రతి పదవికి ఠీవీ తెచ్చిన ఘనుడు మన తెలుగు బిడ్డ పివి అని చిలకలూరిపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త ఎం రాధాకృష్ణ అన్నారు. భారతదేశ మాజీ ప్రధాని పీవీ నరసింహారావు జయంతి కార్యక్రమాన్ని ఉమ్మడి గుంటూరు జిల్లా కాంగ్రెస్ సేవాదళ్అధ్యక్షుడుజాస్తినాగాంజనేయులు అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమం సందర్భంగా తొలుత పివి చిత్రపటానికి జిల్లా కాంగ్రెస్ నాయకులు ఎర్రగళ్ల రవి రెడ్డెం నర్సిరెడ్డి బ్రాహ్మణ సంఘం యువ నాయకులు రామచంద్రుల విక్రమాదిత్య పూలమాలలు వేసి ఘనంగా జయంతి జేజేలు పలికారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన నియోజకవర్గ సమన్వయకర్త ఎం రాధాకృష్ణ మాట్లాడుతూ ప్రతిపక్షాల అసమర్ధ పాలన కారణంగా అప్పుల ఊబిలో కూరుకుపోయిన దేశ ఆర్థిక నావకు తాను దిక్సూచిగా నిలిచి విజయ తీరాలకు చేర్చిన ఘనుడు పీవీ నరసింహారావు అని అన్నారు ఆర్థిక విధానాన్ని ప్రవేశపెట్టి ప్రభుత్వ ప్రైవేటు రంగాలు రెండింటిని పరుగులు పెట్టించడం ద్వారా దేశ ఆర్థిక స్థితిని దుస్థితి నుండి ఉన్నత స్థితికి చేర్చిన దిక్సూచి పీవీ నరసింహారావు అని అన్నారు నేడు ప్రపంచంలో అగ్రరాజ్యాలుగా సంపన్న దేశాలుగా పిలువబడిన దేశాలు కూడా ఆర్థిక మంత్రి సంక్షోభంలో కొట్టుమిట్టాడుతున్నప్పటికీ భారతదేశం నేడు ఆర్థికంగా సుస్థిరంగా ఉన్నదంటే కారణం పీవీ నరసింహారావేనని వేనోళ్ళ కొనియాడారు ముఖ్యమంత్రిగా భూసంస్కరణలు ప్రవేశపెట్టి రాష్ట్రములో నవ శకానికి శ్రీకారం చుట్టిన పీవీ నూతన ఆర్థిక విధానాన్ని ప్రవేశపెట్టి దేశ ఆర్థిక రంగ చరిత్రలో సువర్ణాక్షర లిఖిత స్థానాన్ని సంపాదించారని అన్నారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ మైనారిటీ విభాగం కార్యదర్శి షేక్ నస్రుద్దీన్, జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఇంటూరి భవానీ వెంకటేష్ నియోజకవర్గ కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు కాటూరి కోటేశ్వరరావు, గుంటూరు జిల్లా కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షుడు జాస్తి నాగాంజనేయులు ,జిల్లా కాంగ్రెస్ నాయకులు ఎరగళ్ల రవి, రెడ్డెం నర్సిరెడ్డి నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కారుచోల స్వప్న కుమార్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పల్లె పోగు రాజు ,కోవూరు రాజా, ఉప్పాల బాబు పెదలంక వెంకటేశ్వర్లు ఎప్పాల అంజిరెడ్డి పుల్లగూర పరదేశి టి ఎలిజబెత్ రాణి ,టి వెంకట్రావు టి చంద్రశేఖర రెడ్డి పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

## పెరవలి పాలెం లో ప్రారంభమైన పంట కాలువల మరమ్మత్తు పనులు

**వేమురు(భట్టిప్రోలు, పెన్ పవర్ జూన్ 28**

వేమూరు నియోజకవర్గం లోని 285 మూల్పూరు మరియు పెరవలిపాలెం నీటి సంఘాల పరిధిలో శనివారం సాగునీటి కాలువల మరుమత్తు పనులుప్రారంబమయ్యాయి.సాగు నీటి సంఘాల అధ్యక్షులు చవ్వాకుల లీలా కృష్ణమూర్తి పనులను పర్యవేక్షిస్తుపలు సూచనలు చేసారు.ఈ యన వెంట నీటి సంఘాల సభ్యులు జవ్వాజి శ్రీనివాస రావు,స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ చైర్మన్ పులివర్తి చిరంజీవి మరియు రైతులు పాల్గొన్నారు.



## పార్టీ గ్రామ కమిటీలను పూర్తి చేయాలి

### ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్





**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, మచిలీపట్నం, జూన్, 28:**

తెలుగుదేశం పార్టీ కార్యాలయం లో నియోజకవర్గ పరిధిలో అన్ని గ్రామాలలో కమిటీలను పూర్తి చేయాలని ఎమ్మెల్యే కాగిత కృష్ణప్రసాద్ కోరారు. నియోజకవర్గ పరిశీలకులు గొట్టిముక్కల రఘురామరాజు, రాష్ట్ర బీసీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బొడ్డువేణుగోపాలరావు, సంస్థాగత ఎన్నికల పరిశీలకులు గోపు సత్యనారాయణ, పరిశీలకులు గోకరకొండ సునీల్ మరియు అన్ని మండల అధ్యక్ష,కార్యదర్శులు,వివిధ మండలాల పార్టీ పరిశీలకుల సమావేశంలో ఎమ్మెల్యే కాగిత కృష్ణప్రసాద్ మాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలో అన్ని మండలాల్లో ప్రతి గ్రామానికి వెళ్లి గ్రామ,వార్డు కమిటీలను పార్టీ నాయకులు కార్యకర్తల ఆమోదంతో పూర్తి చేసి పార్టీ కేంద్రానికి పంపాలని అన్నారు పార్టీ పరిశీలకులు గోపు సత్యనారాయణ మాట్లాడుతూ పార్టీ ఆదేశాలు ప్రకారం సంస్థగత విధి విధానాలను,మండల పరిశీలకులు అనుసరించవలసిన పద్ధతులను వివరించారు. ఈ సమావేశంలో గూడూరు మండల అధ్యక్షుడు పోతన స్వామి,పెడన మండల అధ్యక్షుడు శలపాటి ప్రసాద్, పెడన పట్టణ అధ్యక్షుడు యక్కల శ్యామలయ్య,బంటుమిల్లి అధ్యక్షుడు కూనపరెడ్డి వీరబాబు,కృత్తివెన్ను అధ్యక్షుడు ఒడుగు తులసీరావు,పరిశీలకులు లింగాల మురళి,తదితరులు పాల్గొన్నారు.

## డ్రగ్స్ స్మగ్లర్ల అరెస్ట్



**చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, జూన్ 28**

బెంగుళూరు నుండి గుంటూరుకు అక్రమంగా డ్రగ్స్ రవాణా చేస్తున్న ఇద్దరు నిందితులను చిలకలూరిపేట రూరల్ సీఐ బి. సుబ్బానాయుడు ఈరోజు అరెస్టు చేశారు. వారి వద్ద నుండి 25 గ్రాముల డ్రగ్స్‌ను స్వాధీనం చేసుకున్నారు. అరెస్ట్ అయిన నిందితులు చల్లా గోపి (23), తండ్రి లేట్ కోటేశ్వరరావు, డి. నం. 5-64-34, 2/19వ లైను, బ్రాడీపేట, గుంటూరు టౌన్ మరియు షేక్ ఫారుక్ (29), తండ్రి షాకీర్, చెక్కల బజార్, సంగడిగుంట, గుంటూరు టౌన్ గా గుర్తించారు. నిందితులను అరెస్ట్ చేసిన అనంతరం, వారిని రిమాండ్‌కు పంపినట్లు చిలకలూరిపేట రూరల్ సీఐ బి. సుబ్బానాయుడు తెలిపారు. డ్రగ్స్ రహిత సమాజం కోసం తమ పోరాటం కొనసాగుతుందని ఆయన స్పష్టం చేశారు.